విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 19, అక్టోబర్ 2023

రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం వైఫల్యం

..సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్

పంటలను పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

విశాలాంధ్ర-ఉరవకొండ: సకాలంలో వర్షాలు రాకపోవడంతో వేరుశనగ, తదితర పంటలను నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ అన్నారు. బుధవారం ఉరవకొండ మండలం బూదగవి గ్రామంలో వేరుశనగ పంట నష్టపోయిన పొలాలను పరిశీలించి రైతుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎకరాకు రూ.40వేలు చొప్పున పెట్టుబడులు పెట్టి వేరుశనగ పంటను రైతులు సాగు చేశారని. అయితే సకాలంలో వర్షాలు రాకపోవడంతో పంట దిగబడి 90 శాతం తగ్గిపోయిందన్నారు. కౌలు రైతుల పరిస్థితి మరీ దయనీయంగా ఉందన్నారు. ఉరవకొండ నియో జకవర్గంలో హంద్రీనీవా కాలువ అందుబాటులో ఉన్నప్పటికీ ప్రభుత్వం డిస్ట్రిబ్యూటరీ కాలువలను పూర్తి చేయకపోవడంతో వ్యవసాయానికి సాగునీరు అందలేకపోయిందన్నారు. పాలకుల శాపం వల్ల రైతులు కష్టాలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాయలసీమ డెవలప్మెంట్ కార్పొరేషన్ కరువు నివారణ ప్రాజెక్టులో హంద్రీనీవా ప్రాజెక్టు ఉన్నప్పటికీ కూడా ఫలితం లేదన్నారు. ప్రభుత్వం స్పందించాలని పంటలు నష్టపోయిన అ రైతులకు పరిహారం అందించాలని హంద్రీనీవా, హెచ్ఎల్సి కాలువల కింద పంటలు సాగు చేస్తున్న రైతులకు పంట పూర్తయ్యే వరకు కూడా సాగునీటిని అందించాలని పేర్కొన్నారు. అవసరమైతే విజయవాడలో పెద్దఎత్తున ధర్నా చేపడతామన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మధు సూదన్ నాయుడు, రైతు సంఘం నాయకులు రంగారెడ్డి, సీనప్ప మురళి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కృష్ణమూర్తి, విరుపాక్షి జ్ఞానమూర్తి, సిద్ధప్ప, ఎర్రిస్వామి పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల పరిశీలన

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా.ఈ .బి . దేవి కళ్యాణదుర్గం మండలం గోళ్ల, రాయదుర్గంలోని రాజీవ్ గాంధీ కాలనీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం.నందు జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్స్ ను పరిశీలించడం జరిగింది. వైద్య సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం. ప్రజల ఆరోగ్యం కోసం ఈ పథకం ప్రవేశ పెట్టిందని కావున ప్రతి ఒక్కరికి మెరుగయినా వైద్యం. అందించాలని. వైద్య సిబ్బందికి సలహాలు సూచనలు ఇచ్చారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో డియంహెచ్ఓతో పాటు సంబంధిత డాక్టర్స్ పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు. జిల్లాలో ఈ రోజు జరిగిన 28 జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఈ రోజు8123 మంది వైద్య సేవలు తీసుకోగా 1456. మందిని వై ఎస్ఆర్ కంటి వెలుగు క్రింద వైద్యం తీసుకొన్నారు. అలాగే ఆరోగ్యశ్రీ పథకం క్రింద 385 మందిని మెరుగయినా వైద్యం కోసం ఇతర ఆసుపత్రు లకు పంపడం జరిగిందని తెలిపారు.

చంద్రబాబు అరెస్టు అక్రమం

విశాలాంధ్ర-అనంతపురం: టీడీపీ అధినేత, మాజీ సీఎం చంద్రబాబునాయుడును సీఎం అక్రమంగా అరెస్టు చేయించి జైలుకు పంపడం దారుణమని మాజీ డిప్యూటీ మేయర్ సాకే గంపన్న అన్నారు. అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి ఆదేశాల మేరకు బుధవారం గులాజర్ పేటలోని 17వ డివిజనులో బాబుతో నేను సైతం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. నాలుగున్న రేళ్లలో వైసీపీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని వచ్చి ఎన్నికల్లో చంద్రబాబును సీఎంగా చేసుకుంటేనే ఏపీకి భవిష్యత్తు ఉంటుందని ప్రజలకు వివరించారు. అనంతరం బాబుతో నేను సైతం కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమం లో 18వ డివిజన్ ఇంచార్జ్ ఖలందర్, హసీనాబేగం, జిల్లా అధికార ప్రతినిధి జెయం బాషా, ఐటిడిపి మంజు, అబ్దుల్ హిదాయత్, ముస్తాక్ రాములమ్మ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం పరిశీలన

విశాలాంధ్ర-తాడిపత్రి: మండలంలోని ఎర్రగుంటపల్లి యూనిట్ లోని రావి వెంకటాంపల్లి గ్రామాలలో బుధవారము తెలంగాణ వ్యవసాయ అధికారుల సభ్యులు అరవింద్, కిరణ్ టీం క్షేత్ర స్థాయిలో సందర్శించారు. ఇందులో భాగంగా వివిధ రకాల పంటలు ప్రకృతి వ్యవసాయం పద్ధతులలో పండించిన రైతులు రామ్మోహన్, భానుమతి, సుబ్బలక్షుమ్మ, రవీంద్ర సత్య నారాయణ, కొండయ్య వేసిన దానిమ్మ, అరటి, వెజిటబుల్, ఏటీఎం పప్పుశనగ పంటలను పరిశీలించారు. రైతులు పకృతి వ్యవసాయ పద్ధతిలో ఏ విధంగా పంటలు సాగు చేస్తున్నారనే విషయాన్ని రైతులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అరవింద్, కిరణ్ టీం డివిజన్ ఇంచార్జ్ రవీంద్ర, ఆర్పి నవీన్ రైతులు హాజరయ్యారు.

బ్రహ్మోత్సవాల బుక్‌లెట్ విడుదల

విశాలాంధ్ర-తాడిపత్రి: శ్రీ చింతల వెంకటరమణ స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయ బుక్‌లెట్‌ను బుధవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేతుల మీదుగా విడుదల చేశారు. ముందుగా ఎమ్మెల్యే నివాసానిని ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కంది గోపుల మురళి ప్రసాద్‌రెడ్డి ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి ఆలయ ప్రధాన అర్చకులు స్వామివారి తొలి కంపత్రాలు, శేషవస్త్రం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి అందజేశారు. నేడు జరగబోయే ప్రమాణ స్వీకార మహోత్సవంకు ఎమ్మెల్యేని ఆహ్వానించారు. కార్యక్రమంలో ఈవో సుబ్రహ్మణ్యం, ఆలయ పురోహితుడు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వేములపాడులో జగనన్న సురక్ష

విశాలాంధ్ర-యాడికి: వేములపాడు గ్రామ సచివాలయంలో బుధవారం అధికారులు ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి తాడపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మరియు మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన ప్రియతమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలోని ప్రతి కుటుంబం సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలన్న లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి వెంకటరామిరెడ్డి, తహసిల్దారు అలెగ్జాండర్,ఈఓఆర్డి వెంకటేష్, పంచాయతీ అధికారి అరుణ్‌కుమార్,సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

మహిళలు బాగుంటే గ్రామాల అభివృద్ధి

ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: మహిళలు బాగుంటే కుటుంబాలు తద్వారా గ్రామాలు అభివృద్ధి చెందుతాయని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ అభిప్రాయపడ్డారు. ఆర్డీటి, జిల్లా పోలీసుశాఖ మరియు కొందరు దాతల సహకారంతో స్థానిక షికారీ కాలనీలోని 55 కుటుంబాలకు ఈరోజు వివిధ రకాలుగా సాయం అందించారు. జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్, ఆర్డీటి మహిళా సాధికారత విభాగం డైరెక్టర్ శ్రీమతి విశాల ఫెర్రర్ ఆధ్వర్యంలో 14 మంది దివ్యాంగులకు ట్రై సైకిళ్లు, వీల్ ఛేయిర్లు, కృత్రిమ అవయవాలు, వాకింగ్ స్టిక్స్, తదితర పరికరాలను అందజేశారు. అంతే కాకుండా.. విజయ దశమి పర్వదినం పురస్కరించుకుని 90 మంది మహిళలకు చీరలు, తదితరాలు.. 80 మంది పురుషులకు షర్టులు, లుంగీలు, టువాళ్లు... 146 మంది చిన్న పిల్లలకు డ్రస్సులు పంపిణీ చేశారు. అనంతపురం జిల్లాకు ఆర్డీటీ వరమని పేర్కొంటు వివిధ ఆర్డీటీ సేవలను ఎస్పీ ఈ సందర్భంగా గుర్తు చేశారు. షికారి పిల్లలకు ఏదైనా విద్య, తదితరాల అభివృద్ధి సహకారం కోసం జిల్లా పోలీసుశాఖ ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో అనంతపురం డీఎస్పీ జి.ప్రసాదరెడ్డి, ఆర్డీటీ హౌసింగ్ విభాగం డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, వికలాంగుల విభాగం డైరెక్టర్ రఫిక్, రీజినల్ డైరెక్టర్ లక్ష్మణరావు, ఏటిఎల్ మల్లికార్జున, ఎస్బీ సి.ఐ జాకీర్ హుస్సేన్, డీసీఆర్బీ సి.ఐ విశ్వనాథచౌదరి, వన్‌టౌన్ సిఐ రెడ్డప్ప, దాతలు... కళ్యాణ చక్రవర్తి, శివకుమార్, యోగేష్ కుమార్ మిత్ర బృందం పాల్గొన్నారు.

పెన్నహోబిలం ఆలయ అభివృద్ధికి రూ.1.25 కోట్లు

విశాలాంధ్ర-ఉరవకొండ: అనంతపురం జిల్లాలో ప్రసిద్ధిగాంచిన పెన్నాహోబిలం లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన అభివృద్ధి కోసం ప్రభుత్వం ఒక కోటి 25 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్సీ శాసనమండలి ప్రివిలేజ్ కమిటీ చైర్మన్ వై.శివరామిరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో తాను పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని, భక్తుల సౌకర్యార్థం డార్మెంటరీ హాలు నిర్మించాలని దాదాపు రెండు కోట్ల రూపాయలతో అంచనాలు వేయించి దేవాదాయ శాఖ వారికి పంపడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా దేవాదాయశాఖ వారు ఈ పుణ్యక్షేత్రం అభివృద్ధి కోసం కామన్ గుడ్ ఫండ్ నుండి ఒక కోటి 25 లక్షల రూపాయలు మం జూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని, పేర్కొన్నారు. మంజూరు చేసిన నిధులలో 20% అనగా 25 లక్షల రూపాయలను దేవాలయ ఆదాయం నుండి భరించాలని కోటి రూపాయలు ప్రభుత్వం సమకూరుస్తుందని తెలియజేశారు. ఈ పుణ్యక్షేత్రంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి కార్యాచరణ రూపొందించి ప్రభుత్వానికి నివేదికలు పంపామని అవి కూడా త్వర లోనే మంజూరు అవుతాయని తెలిపారు. రాష్ట్ర స్థాయి లోనే పుణ్యక్షేత్రం మంచి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకోబోతున్నామని ఎమ్మెల్సీ తెలిపారు. నియోజకవర్గంలో ఇప్పటికే శ్రీవాణి ట్రస్ట్ ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీలో దేవాలయాలు నిర్మించుకోవడానికి ఒక్కొక్క దేవాల యానికి 10 లక్షల రూపాయల చొప్పున దాదాపు 12 దేవాలయాలుకు వివిధ గ్రామాలలో మంజూరు చేయించినట్లు చెప్పారు.

ఫస్ట్ లెవెల్ చెకింగ్‌ను సక్రమంగా నిర్వహించాలి

కలెక్టర్ (ఎఫ్.ఏ.సీ) కేతన్ గార్గ్

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: ఈవీఎంలు, వివి ప్యాట్స్ ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహిం చాలని కలెక్టర్ (ఎఫ్.ఏ.సీ) కేతన్ గార్గ్ అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం నగరంలోని పాత ఆర్డీఓ కార్యాలయం కాంపౌండ్ లో ఉన్న ఈవీఎం గోడౌన్లో ఈవీఎంలు, వివి ప్యాట్స్‌ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సీ) కేతన్‌గార్గ్ తనిఖీ చేశారు.

కలెక్టర్ (ఎఫ్.ఏ.సీ) మాట్లాడుతూ ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమంలో ఎన్నికల కమిషన్ నియమ, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. ఈనెల 16వ తేదీన ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమాన్ని మొదలు పెట్టడం జరిగిందని, నవంబర్ 10వ తేదీ వరకు కార్యక్రమం కొనసాగుతుందని, సజావుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ గాయత్రీదేవి, అనంతపురం, గుంతకల్లు ఆర్డీఓలు మధుసూదన్, రవీంద్ర, డీపీఓ ప్రభాకర్ రావు, తహసీల్దార్ శ్రీధర్ మూర్తి, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం

ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

విశాలాంధ్ర-అనంతపురం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'జగనన్న ఆరోగ్య సురక్ష' క్యాంప్ లకు గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణాల్లో ప్రజల నుండి సైతం విశేష స్పందన వస్తోందని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం నగరంలోని టీవీ టవర్, పాతూరు కస్తూరిబా స్కూల్స్ లలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్ లను ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పరిశీలించారు. ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ.. దేశ చరిత్రలోనే ఎక్కడా, ఎన్నడూ లేని విధంగా మన రాష్ట్రంలో సీఎం జగన్ ఎన్నో విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చారని చెప్పారు. నాడు-నేడు ద్వారా విద్య, వైద్య రంగాలను కార్పొరేట్ కు ధీటుగా అభివృద్ధి చేశారన్నారు. గతంలో దివంగత సీఎం వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీని తీసుకువచ్చి దాదాపు 1000 జబ్బులకు కార్పొరేట్ హాస్పిటల్స్ లో ఉచితంగా వైద్యం అందిస్తే, ఆయన తనయుడు సీఎం జగన్ 3500 పైగా జబ్బులను ఆరోగ్యశ్రీ లోకి తీసుకు వచ్చారని గుర్తు చేశారు. వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్, అర్బన్ హెల్త్ సెంటర్ లు ఏర్పాటు చేసి కార్పొరేట్ ఆస్పత్రులకు దీటుగా వైద్య సేవలు అందిస్తున్నారని చెప్పారు. 'జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్'ల ద్వారా వివిధ రకాలైన వైద్య పరీక్షలు నిర్వహించడమే కాకుండా అవసరమైన ఆరోగ్యశ్రీ రెఫరల్ హాస్పిటల్స్‌లో కూడా ఉచిత వైద్యం అందిస్తారని స్పష్టం చేశారు. అనంతపురం నగరంలోని వైయస్సార్ హెల్త్ సెంటర్, సీడీ హాస్పిటల్, జనరల్ హాస్పిటల్, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రితో పాటు 42 ప్రైవేట్ కార్పొరేట్ ఆస్పత్రిలో కూడా ఆరోగ్యశ్రీ ద్వారా వివిధ రకాల జబ్బులకు ప్రభుత్వం ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారని స్పష్టం చేశారు. సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వైయస్సార్ సీపీ యూత్ ప్రెసిడెంట్ మదన్ మోహన్ రెడ్డి, సర్పంచ్ ఉదయ్, ఉపసర్పంచ్ సుమిత్రా, కార్పొరేటర్ బాబా ఫక్రుద్దీన్ పాల్గొన్నారు.

ఆటోడ్రైవర్ల పొట్టలుకొట్టే ..

జీఓలను వెంటనే రద్దు చేయండి

ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజా రెడ్డి.

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: ఓవైపు అపరాధరుసుం, మరోవైపు గ్రీన్ టాక్స్ పేర్లతో విడుదల చేసిన జీవో నెంబర్ 21,జీవో నెంబర్ 31 ని వెంటనే రద్దు చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి డిమాండ్ చేశారు.ఈ మేరకు బుధవారం జిల్లా కలెక్టరేట్ వద్ద ఆటో కార్మికులు ధర్నా నిర్వహించారు. ఏపీ ఆటో వర్కర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా మంగళ వారం జిల్లా కలెక్టరేట్ ఎదుట యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంధర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 894 గెజిట్ విడుదల దీంతో వాహన దారులకు అపరాధ రుసుం తోపాటు గ్రీన్ ట్యాక్స్ పెంచేందుకు విడుదల చేసిన జీవో నెంబర్ 21,జీవో నెంబర్ 31ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్ల నుండి ప్రభుత్వానికి వస్తున్న ఆదాయంలో 25 శాతం కేటాయించి ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. వడ్డీ లేకుండా బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీస్ ఈ చలానాలు ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు రాజేష్‌గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణుడు, జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు అనంత పురం ఆటో డ్రైవర్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు, నారాయణ స్వామి, సూరి, దాదు రామాంజనేయులు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

నారా భువనేశ్వరిని కలవడానికి అడ్డంకులు ఎందుకు : పరిటాల సునీత

విశాలాంధ్ర-రాప్తాడు(రామగిరి): మాజీ సీఎం చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో రాజమండ్రిలో ఉంటున్న ఆయన సతీమణి నారా భువనేశ్వరిని కలవడానికి టీడీపీ శ్రేణులు వెళ్తుంటే పోలీసులు అడ్డుకోవడం చూస్తే రాజమండ్రి ఏపీలో ఉందా లేక పాకిస్థాన్ లో ఉందా అని మాజీ మంత్రి పరిటాల సునీత ప్రభుత్వాన్ని నిలదీశారు. నారా భువనేశ్వరిని కలిసేందుకు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు వెళ్తున్నారుని...ఈ క్రమంలో పోలీసులు రాజమండ్రికి వెళ్లకూడదంటూ రాప్తాడు నియోజకవర్గం లోని పలువురు నాయకులకు నోటీసులు ఇవ్వడమేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురం నగరంలోని తన నివాసంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టు తర్వాత నిరసనలు తెలియజేస్తుంటే అడ్డుకున్నారని.. మాతో పాటు చాలామంది కార్యకర్తలు నాయకులపై కేసులు కూడా పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు నారా భువనేశ్వరి గారిని కలిసి సంఘీభావం తెలిపితే మీకున్న అభ్యంతరం ఏంటని ఆమె ప్రశ్నించారు. వైసీపీ పెద్దలు చెప్పినట్లుగా పోలీసులు అప్రజాస్వామికంగా నడుచుకుంటున్నారని కొంచమైనా వారు తమ విధుల గురించి ఆలోచించుకోవాలని సూచించారు. రాజమండ్రిలో మా పార్టీ నాయకులు ఏమైనా గొడవలు చేశారా లేక నారా భువనేశ్వరిని కలవకూడదని చెప్పడానికి ఏదైనా ఒక కారణం చెప్పాలని సునీత డిమాండ్ చేశారు. టీడీపీలో ఉన్న ఐక్యత, పట్టుదల చూసి భయంతోనే వైసిపి ప్రభుత్వం ఇలా పోలీసులు ద్వారా నోటీసులు ఇప్పిస్తోందని విమర్శించారు.కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ బీసీల అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య, రాప్తాడు కన్వీనర్ పంపు కొండప్ప ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి శీన, మరూరు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

విశాలాంధ్ర-శింగనమల: ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఈనెల 26వ తేదీన తిరుపతి నుండి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పేరు పోగువెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో రాయలసీమ జిల్లాల ముఖ్య నాయకులతో తిరుపతి నుండి విజయవాడవరకు ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కోసం పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచేపల్లి రామాంజనేయులు తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచేపల్లి రామాంజనేయులు మాట్లాడుతూరాష్ట్రవ్యాప్తంగా మాదిగల జనాభా అధికంగా ఉన్ననూ జనాభా ప్రాతిపదికన రాజకీయ ప్రాధాన్యత కల్పించకుండా పాలకులు మోసం చేస్తున్నారని, మాదిగలకు ఏ రాజకీయ పార్టీ న్యాయం చేస్తుందో వారికి మా మద్దతు ఉంటుందని తెలిపారు. ఏబిసిడి వర్గీకరణ సాధన కోసం తిరుపతి నుండి పాదయాత్ర మొదలై నవంబర్ 30వ తేదీన విజయవాడ చేరుకుంటుందని, అక్కడ జింఖానా మైదానంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని మాదిగలందరూ అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

బీటెక్ పరీక్ష ఫలితాలు విడుదల

విశాలాంధ్ర- జేఎన్టీయూఏ: జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం పరిధిలో ఆగష్టు, సెప్టెంబర్ నెలలో నిర్వహించిన బీ.టెక్ రెండవ సంవత్సరం రెండవ సెమిస్టర్ (అర్20) రెగ్యులర్, బీ.టెక్ రెండవ సంవత్సరం రెండవ సెమిస్టర్ (అర్19), (అర్15) సప్లిమెంటరీ ఫలితాలు, బీ.టెక్ రెండవ సంవత్సరం ఒకటవ సెమిస్టర్ (అర్20), (అర్19) , (అర్15) సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు డైరెక్టర్ అఫ్ ఎవాల్యుయేషన్ ఆచార్య ఇ.కేశవ రెడ్డి, కంట్రోలర్ అఫ్ ఎక్సామినేషన్ ఆచార్య బి.చంద్ర మోహన్‌రెడ్డి తెలిపారు. పరీక్షా ఫలితాలను వెబ్ సైట్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

డెంగీతో మరణించిన చిరంజీవి కుటుంబాన్ని పరామర్శించిన అధికారులు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ పట్టణంలో డ్రైవర్స్ కాలనీలో డెంగ్యూ జ్వరంతో మరణించిన చిరంజీవి కుటుంబాన్ని జిల్లా అదనపు మలేరియా నివారణ అధికారి కే.సత్యనారాయణ ఎంపీడీవో ఎండి అమృతరాజు ఉరవకొండ ప్రభుత్వ డాక్టర్ వినీత మలేరియా సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండ రామిరెడ్డి ఉరవకొండ మేజర్ పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఏ గౌస్ సాహెబ్ తదితరులు బుధవారం పరామర్శించి జరిగిన వాస్తవాలను విచారిం చారు. అనంతరం జిల్లా అధికారి మాట్లాడుతూ ఉరవకొండ పట్టణంలో పలు వీధులలో అవగాహన సదస్సులు నిర్వహించి సమావేశాలలో మహిళలను ప్రజల్ని చైతన్య పరచమన్నారు. డ్రైవర్స్ కాలనీ తదితర ప్రాంతాలలో పారిశుద్ధ కార్యక్రమాలు చేపడతామని, యాంటీ లార్వా పద్ధతులు దోమల నివారణ పద్ధతులు స్ప్రేయింగ్ చేయించామని తెలిపారు.

ప్రాపర్టీ కేసులను ఛేదించండి .. ఎస్పీ

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: ప్రాపర్టీ కేసుల ఛేదింపునకు కృషి చేయాలని... దొంగతనాలు జరుగకుండా ముందస్తు నిఘా వేయాలని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశించారు. బుధవారం ఆయన ఇటుకలపల్లి పోలీసు స్టేషన్‌ను సర్కిల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ ఆవరణ పరిశుభ్రంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. వివిధ నేరాలలో సీజ్ చేసిన వాహనాలను త్వరితగతిన డిస్పోజల్ చేయాలన్నారు. రికార్డులను తనిఖీ చేశారు. స్టేషన్, సర్కిల్ పరిధిలోని గ్రామాల్లో తాజా పరిస్థితులపై ఆరా తీశారు. సిబ్బందిని సమన్వయం చేసుకుని కేసులు పెండెన్సీ లేకుండా చూసుకోవాలన్నారు.

వైసీపీ సేవాదళ్ ఉరవకొండ పట్టణ అధ్యక్షుడిగా వసికేరి మల్లికార్జున

విశాలాంధ్ర-ఉరవకొండ: వైఎస్ఆర్సిపి పార్టీ అనుబంధ విభాగం సంఘం సేవాదళ్ ఉరవకొండ పట్టణ అధ్యక్షులుగా ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీ 15వ వార్డు సభ్యులు వసికేరి మల్లికార్జున ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షులు మల్లికార్జున మాట్లాడుతూ ఉరవకొండ పట్టణంలో వైసీపీని బలోపేతం చేయడానికి తను వంతు కృషి చేస్తానన్నారు. తనపై ఎంతో నమ్మకంతో సేవాదళ్ విభాగం అధ్యక్ష పదవి కేటాయించిన ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డికి, యువజన విభాగం జోనల్ చైర్మన్ ప్రణయ్ రెడ్డికి మల్లికార్జున కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఉరవకొండలో వైసీపీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు.

చంద్రబాబు అక్రమ అరెస్టుపై కరపత్రాల పంపిణీ

విశాలాంధ్ర- అనంతపురం: మాజీ సీఎం చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుపై 30వ డివిజన్ టీడీపీ శ్రేణులు ఇంటింటికి తిరిగి చంద్రబాబు అక్రమ అరెస్ట్ అంశంపై వివరించారు. బుధవారం అనంతపురం మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఆదేశాల మేరకు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టులను నిరసిస్తూ డివిజన్ లో బాబుతో నేను అనే కార్యక్రమం నిర్వహించారు. అక్రమ అరెస్టు అంశాన్ని ప్రజలు ఖండించారని టీడీపీ సీనియర్ నాయకుడు బంగి నాగ అన్నారు. బాబుతో మేమంతా అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు రాజేష్, జిల్లా అధికార ప్రతినిధి జేయం భాష, గంగవరం బుజ్జి, వెంకటప్ప ప్రదీప్ శివ, అనిల్ పాల్గొన్నారు.

ఆక్రమణదారుల నుంచి భూములు కాపాడండి

-వంక పరంబోగు, దేవాదాయ భూములు కనిపిస్తే వాటి చుట్టూ ప్రదక్షిణ చేస్తున్న భూబకాసురులు

- వెంటనే రక్షణ చర్యలు చేపట్టండి..

- సిపిఐ నియోజవర్గం కార్యదర్శి మధు డిమాండ్

విశాలాంధ్ర-బత్తలపల్లి: దేవాదాయ, పరంబోగులు భూములు కనిపిస్తే అధికార పార్టీ నాయకులు ఆక్రమించ దానికి ప్రదక్షిణలు చేస్తున్నారని ధర్మవరం నియోజకవర్గం కార్యదర్శి మధు పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఏఐటీ యూసీ కార్యాలయంలో ఆయన రైతు సంఘం జిల్లా కార్యదర్శి జేవి రమణ, వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్యలతో కలసి విలేకరులతో మాట్లా డుతూ బత్తలపల్లిలో సర్వేనెంబర్ 401 లో 19.84 దేవా దాయ భూమున్నది. ఈ భూముల ఆక్రమించడానికి కొంత మంది అక్రమ దారులు అధికారుల చుట్టూ ప్రదర్శనలు చేస్తున్నారు. అదేవిధంగా వంక పోరంబోకు, చుక్కల భూములు ఎక్కడున్నా వాటిపై కన్నేసి దొంగ డాక్యు మెంట్లు సృష్టించి ఆక్రమించుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. రెవెన్యూ అలాంటి భూములను గుర్తించి పేద లకు ఇళ్ల స్థలాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా 2018-19 నుండి రాష్ట్ర ప్రభుత్వం రైతుల సొంత భూములను చుక్కల భూములుగా కేటా యించి రైతుల సమస్యల పరిష్కారం కోసం వారి ఇబ్బందుల కొరకు భూముల అమ్ముకోలేని పరిస్థితిలో రైతులు దిక్కుతోచన ప్రజల రైతులు ఉన్నారని కావున రైతుల ఇబ్బందుల అవసరాల కోసం ఉపయో గించుకునే విధంగా వారి భూములను వాళ్ళ భూమి రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కుల్లాయప్ప, సిపిఐ మండల కార్యదర్శి వెంకటేష్, మండల సహాయ కార్యదర్శి, గుండాల ఓబు లేష్, సిపిఐ నాయకులు మాతంగి వెంక టేష్, సత్యప్ప, అంకే నారాయణ, జయమ్మ, ఫక్రుద్దీన్ సమావేశంలో పాల్గొన్నారు.

అధికార దాహంతో చంద్రబాబుపై తప్పుడు కేసులు

సిపిఐ జనసేన సంఘీభావం

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని గుట్టురు గ్రామము నందు టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్ర బాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా గుట్టురు గ్రామంలో బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా బుధవారం సిపిఐ జనసేనతో కలిసి తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి సవిత నేతృత్వంలో గ్రామంలోని వారపు సంత, ఇంటిటికి వెళ్లి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ ప్రజలకు వివరిస్తూ కర పత్రాలు పంచుతూ బాబుగారి మద్దతుగా 9261292612 నెంబర్‌కు మిస్‌కాల్ ఇవ్వాలని తెలియచేస్తున్న సవితమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ వర్గం ప్రజలు సంతోషంగా లేరని వైసిపి ప్రభుత్వం అన్ని వనరులను దోచుకుని దేశంలోనే అత్యంత అవినీతి గల ప్రభుత్వముగా పేరు తెచ్చుకుందని రాష్ట్రంలో ఏ వర్గానికి చెందిన ప్రజలు కూడా సంతోషంగా లేరని అనేక రకమైన ఇబ్బందులతో ప్రజలు ఉన్నారని వైసీపి రాష్ట్రా న్ని దోచుకుంటూ అన్ని విధాలా పూర్తిస్థాయిలో అవినీతి చేస్తూ సామాన్య ప్రజలను సర్వనాశనం చేశారని తెలియ జేశారు.చంద్రబాబు నాయుడు,నారా లోకేశ్ సభలకు వస్తున్న జనాన్ని చూసి తట్టుకోలేక జగన్మోహన్‌రెడ్డి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధికారం కోల్పోవడం ఖాయమని గ్రహించిన జగన్మోహన్ రెడ్డి అక్రమంగా అరెస్టు చేశాడని ఏ విధమైన ఆధారాలు లేని తప్పుడు కేసులు బనాయించి చంద్రబాబును జైల్లో బంధించడం జరిగిందని ఇది చాలా దుర్మార్గమైన చర్యని రాష్ట్రంలో ప్రజలు గాని దేశంలో ప్రజలు గాని ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారు చంద్రబాబుకు సంఘీభావం తెలియ చేస్తున్నారు.. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలు పొందడం ఖాయం మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు అవడం ఖాయమని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు మాజీ సర్పంచ్ సూర్యనారాయణ జనసేన కార్యదర్శి కుమార్ పెద్ద ఎత్తున టీడీపీ, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-ఓడిసి రూరల్ : ప్రజల సంక్షేమమే వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ ధ్యేయమని పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. తిప్పేపల్లి పం చాయతీ జెరికుంటపల్లి, ఉంట్లవారిపల్లి, తిప్పేపల్లి తాండ ,ఎస్సీ కాలనీల్లో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు. పేదల సంక్షేమ పథ కాలు కొనసాగాలంటే మరోమారు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు. అలాగే పుట్టపర్తి నుంచి తనను మరోమారు ఎమ్మెల్యే గా ఆశీర్వదించా లని దుద్దుకుంట విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రామనాథరెడ్డి, ఎంపిడిఓ వరలక్ష్మి, ఎస్ఐ మల్లికార్జున రెడ్డి, హౌసింగ్ ఎఈ హరిప్రసాద్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ దీపికా రెడ్డి, ఏపీడీ శ్రీనివాసుల రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మెన్ శ్రీనివాసుల రెడ్డి, జెడ్పిటిసి కుర్లి దామోధర్ రెడ్డి, ఎంపీపీ తుమ్మల పర్వీన్ భాను, మండల కన్వీనర్ మద్దే రాజునాయుడు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే సతీమణి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-ధర్మవరం: నియోజకవర్గంలోని దాడిమర్రి మం డలం గుడంపల్లి గ్రామానికి చెందిన ఓబన్న ఈనెల 15వ తేదీన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఎమ్మెల్యే సం తాపాన్ని తెలిపారు. అనంతరం బుధవారం ఎమ్మెల్యే స్వగృహములో ఆ కుటుంబానికి 50వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే కేతిరెడ్డి సతీమణి సుప్రియ నగదును అందజేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వివిధ రూపాల్లో అమ్మవారు దర్శనం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని పలు దేవాలయాలలో దసన్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు 4వ రోజు బుధవారం ఆలయ కమిటీ, దాతలు, భక్తాదుల నడుమ అర్చకులు ఘనంగా నిర్వహిం చారు. ఇందులో భాగంగా పట్టణంలోని గాంధీ నగర్ లో గల శ్రీ చౌడేశ్వరి దేవాలయంలో ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారు శ్రీ రాజా రాజేశ్వరి దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. తదుపరి సాలే వీధిలో గల శ్రీ పుట్లమ్మ గుడిలో బుధవారం నాలుగవ రోజు రాజా రాజేశ్వరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. తొలుత అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు, పంచామృతా భిషేకం సహస్రనామ కుంకుమార్చన నిర్వహించారు. లక్ష్మీనగర్- రాజేంద్ర నగర్‌లో గల శ్రీ రాజ్యలక్ష్మి చౌడేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారు మహాలక్ష్మిదేవి అలంకరణ చేసి షోడశోపచార పూజలు నిర్వహించారు.

ఆర్టీసీ విజేతలకు బహుమతి పంపిణీ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ధర్మవరం ఆర్టీసీ డిపో ద్వారా పావుగడ రూటు బస్సులో లక్కిడి బాక్సో విజేతలకు బహుమతు లను డిపో మేనేజర్ మోతిలాల్ నాయక్ ఆధ్వర్యంలో అగ్రో ఏజెన్సీ యజమాని మల్లికార్జున సహకారంతో బహుమతులను పంపిణీ చేశారు.డిపో మేనేజర్ మోతిలాల్ మాట్లాడుతూ బస్టాండ్‌లోని ప్రయా ణికుల సమక్షంలో ప్రథమ ద్వితీయ బహుమతులను ఎంపిక చేసా మని, ఇందులో ప్రథమ విజేత ఎగువపల్లికి చెందిన నబీ రసూల్, ద్వితీయ బహుమతి ధర్మవరం పట్టణానికి చెందిన నాగరాజుకి బహు మతులు అందజేశామన్నారు. ప్రతినెలా 15వ తేదీన ఎంపిక చేసిన రూట్లల్లో లక్కీ డీప్ బాక్స్ ద్వారా ఎన్నికైన విజేతలకు బహుమతులను పంపిణీ చేసి గౌరవిస్తామని తెలిపారు. ప్రయాణికులు కేవలం సురక్షిత ప్రయాణాన్ని అందించే ఆర్టీసీ బస్సులలోనే ప్రయాణించాలని కోరారు.

ఘనంగా శరన్నవరాత్రి వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: తొగటవీధిలో గల శాంత కళా చౌడేశ్వరి దేవి ఆల యంలో 40వ శరన్నవరాత్రుల మహెూ త్సవ వేడుకలు ఆలయ అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. తొలుత అమ్మవారికి అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకం, అర్చనలు నిర్వ హించారు. సాయంత్రం మహాలక్ష్మి అలంక రణలో అమ్మవారు భక్తాదులకు దర్శన మిచ్చారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి సంఘం అధ్యక్షులు బంధనాథం వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి సిరివెళ్ల రాధాకృష్ణ, కోశాధికారి డీవీ వెంకటేశులు (చిట్టి) ఉప కార్యదర్శి బండి నాగరాజు పాల్గొన్నారు.

సాలే వీధిలో గల అంబా భవాని దేవాలయంలో ఆలయ కమిటీ, స్వకుల సాలె సమాజం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా దసరా శరన్నవరాత్రి వేడుకలను నిర్వహించారు. తొలుత అమ్మవారు సం తాన లక్ష్మి అలంకారణలో దర్శనమిచ్చారు. ప్రసాద, పూల అలంకరణ దాతలుగా నాగేళ్ల సందీప్-(యూఎస్ఏ), దాశెట్టి నారాయణస్వామి అండ్ సన్స్, కళ్యాణి కాశిరావు అండ్ సన్స్, జుజూరు శ్రీనివాసులు అండ్ సన్స్ వారు ఉభయ దాతలుగా పలువురు వ్యవహరించారు.

యాదవ వీధిలో గల గాయత్రి దేవాలయంలో అమ్మవారు సం తాన లక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమం లో అర్చక సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజశేఖర్ శాస్త్రి, దేవాలయ అర్చకులు సంపత్‌కుమార్ శాస్త్రి, విజయ్‌కుమార్ శాస్త్రి, బ్రాహ్మణ, అర్చక సంఘం వారు పాల్గొన్నారు.

కొత్తపేటలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో అర్చకులు సుదర్శనచార్యులు, సునీల్‌కుమార్ ఆచార్యులు, ఆలయ దేవ స్థానం కమిటీ అధ్వర్యంలో స్వామి వారికి, పద్మావతి అమ్మవారికి ప్రత్యేక పూజ లు, క్షీరాభిషేకం నిర్వహించిన తర్వాత, అమ్మ వారు గౌరీదేవి అలంకారంలో భక్తాదులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో ఆలయ దేవస్థానం, శ్రీ గణపతి సచ్చిదానంద దత్త జ్ఞానబోధ సభా ట్రస్టు సభ్యులు మెటికల కుల్లాయప్ప, శంకర సంజీవులు, దత్త సాంబశివ, రంగా శ్రీనివాసులు, గుదీట్టి రామాంజనేయులు, సాగా సురేష్, బేల్లే నాగప్ప పాల్గొన్నారు.

పెద్దమ్మ తల్లి దేవస్థానంలో.. సాలే వీధిలో గల పెద్దమ్మ తల్లి దేవ స్థానంలో బుగ్గా వంశస్థులు చింతపులుసు రజిని, బుగ్గ పెద్దన్న అండ్ సన్స్ వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు అర్చకులు నిర్వ హించారు. అమ్మవారు మధురమీనాక్షి దేవి అలంకరణలో దర్శనమిచ్చారు.

వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆర్యవైశ్య సంఘం, వాటి అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో నాలుగవ రోజు సాయంత్రం అమ్మవారు రాజా రాజేశ్వరి దేవి అలంకరణ చేసి విశేష పూజలు నిర్వహించారు. పూజ సేవకర్తలుగా తేరు బజార్, కెపిటి వీధి, మెయిన్ బజార్ లలోని ఆర్యవైశ్యులు వ్యవహరించారు. తర్వాత ఆంజనేయ హెూమం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ కమిటీ, శ్రీ వాసవి మహిళా మండలి, ఆర్యవైశ్య యువజన సంఘం, శ్రీ వాసవి భజన మండలి, శ్రీ వాసవి నగర సంకీర్తన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

విశాలాంధ్ర-పుట్టపర్తి : అంతర్ రాష్ట్ర దొంగలను అరెస్టు చేసి 20 తులాల బంగారం కేజీ వెండి ఆరు ద్విచక్ర వాహనాలు స్వాధీనం.ప్రత్యేక నిఘా ఉంచి చోరీలకు అడ్డుకట్ట వేస్తాం.పలు దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠా సభ్యులను పోలీసులు అరెస్టు చేశారు. ముగ్గురు ముఠా సభ్యులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 10 లక్షల రూపాయల విలువచేసే 20 తులాల బంగారు నగలు, 7 .5.లక్షల రూపాయలు విలువచేసే కేజీ వెండి , ఆరు ద్విచక్ర వాహనాలు, 7500 రూపాయల నగదు స్వాధీనపరచుకున్నారు. బుధవారం శ్రీ సత్యసాయి జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో అరెస్టు వివరాలను ఎస్పీ శ్రీ ఎస్వీ మాధవ్ రెడ్డ వెల్లడించారు. సత్య సాయి జిల్లా వ్యాప్తంగా ఇటీవల కాలంలో పలుచోరీలలో కీలక పాత్ర పోషించిన హిందూపురానికి చెందిన ఎస్ దాదా పీర్ (దాదు) , కావడి మహేంద్ర , పరిగి మండలం పాత నర్సాపురం గ్రామానికి చెందిన నవీన్ కుమార్ అను ముగ్గురు అంతర్రాష్ట్ర దొంగల సభ్యులను సిసిఎస్ స్పెషల్ బ్రాంచ్, నల్లమడ సిఐ మూడు టీములు బృందంగా ఏర్పడి దొంగల ముఠా సభ్యులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 17.12 విలువచేసే ప్రాపర్టీను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ వెల్లడించారు. అనంతరం వారిని కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించారు. ఎస్పీ మాధవ్ రెడ్డి మాట్లాడుతూ చోరీలకు పాల్పడితే ఉపేక్షించే ప్రసక్తే లేదని, చోరీలకు అడ్డుకట్ట వేసి తీరుతామన్నారు. ముఠాను పట్టు కోవడంలో కీలకంగా వ్యవహరించిన ఎస్పిసిఐ రవీంద్రారెడ్డి నల్లమాడ సీఐ రాజేంద్ర యాదవ్, పోలీస్ సిబ్బందిని ఎస్పీ అభినందిస్తూ నగదు రివార్డులను అందజేశారు.

కళాకారులకు ఇంటి స్థలమివ్వాలి

విశాలాంధ్ర-పరిగి: కళాకారులకు ఇంటి స్థలం మంజూరు చేయాలని కోరుతూ పెనుగొండ ఎమ్మెల్యే మాల గుండ్ల శంకర్ నారాయణ ఆదేశాలతో మండల ఎంపీపీ ప్రభుకుమార్, సర్పంచ్ శివకుమార్ ఆధ్వర్యంలో ఎస్పీ బాలు కళాకారుల సంఘం తహశీల్దార్ వినతి పత్రం అందజేశారు. తహశీల్దార్ మాట్లాడుతూ కళాకారులకు ఇళ్ల ఒకవేళ ప్రభుత్వ స్థలం లేకపోతే శాసనసభ్యుడు శంకర్ నారాయణతో మాట్లాడి ఏదైనా స్థలాన్ని ప్రభుత్వం తరఫున కొని ఇంటి స్థలాలు ఇవ్వడానికి ప్రయత్నిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కళాకారుల సంఘం అధ్యక్షుడు రామలింగప్ప, రిటైర్డ్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, కళాకారులు గోపాలరావు, జయరాములు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

అనువైన ప్రదేశంలో ఇంటి స్థలాలు ఇవ్వండి..

విశాలాంధ్ర-చిలమత్తూరు: పేదలకు నివాసయోగ్య మైన ప్రదేశంలో ఇంటి స్థలాలు ఇవ్వాలని వ్యవసాయకార్మిక సంఘం జిల్లా నాయకులు గంగాధర్ అన్నారు. చిలమత్తూరు మండలం కోడూరు రెవెన్యూ పొలం 805 సర్వేనెంబర్ లో పేదలు గుడిసెలును సందర్శించి పేదలకు మద్దతు తెలిపారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో అనువైన ప్రదేశంలో ఇంటి స్థలాలు ఇవ్వా లని అన్నారు. ఇప్పుడు పేదలు గుడిసెలు వేసుకున్న స్థలం అన్ని విధాల అనుకూలమైన స్థలం అని అన్నారు. ప్రభుత్వం లే అవుట్ వేసి జగనన్న లేవుట్ కోసం కేటాయించిన స్థలం అని గుర్తుచేశారు. రియాల్టర్ లకు మేలు చేసేందుకు వేరే ప్రదేశంలో స్థలం ఇస్తామనడం దుర్మార్గం అన్నారు. ఇది ప్రభుత్వం కార్యాలయాలకు కేటాయించామని తహశీల్దార్ చెప్పడం వెనుక రాజకీయ ప్రయోజం ఉందని ప్రజా ప్రయోజనం లేదని అన్నారు. నిజంగా ప్రభుత్వ కార్యా లయాలకు రిజర్వ్ చేసి ఉంటే అందుకు సంబంధించిన పత్రాలు చూపాలని డిమాండ్ చేశారు. నామ మాత్రంగా మభ్యపెట్టే ప్రయత్నం చేస్తే ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని అన్నారు. లేఅవుట్ వేసి అభివృద్ధి చేసి పట్టాలు ఇస్తే ప్రభుత్వానికే పేరు వస్తుందని కితా బిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యకాసం జిల్లా అధ్య క్షుడు ప్రవీణ్ కుమార్, నారాయణ, సిపియం మండల నాయకులు లక్ష్మి నారాయణ, ఇళ్ల స్థలాల పోరాట కమిటీ సభ్యులు రహమతుల్లా,సదా శివరెడ్డి, రాయల్ చందు,శివ, యుఎల్ నరసింహ, వెఙు, చరణ్, రాజా, షామిర్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేద ప్రజలకు వరం ..

విశాలాంధ్ర-గుడిబండ: జగనన్న ఆరోగ్య సురక్ష పేద ప్రజలకు వరం లాంటిదని స్థానిక సర్పంచ్ రంగస్వామి పేర్కొన్నారు.మండల పరిధిలోని తాళ్లకెర గ్రామంలోని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని నిరుపేద కుటుంబాలకు చెందిన చాలామంది రోగులు దీర్ఘకాలికంగా వివిధ రకాల వ్యాధులు సోకి తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొం టున్న తరుణంలో ముఖ్యమంత్రి పేద ప్రజల కోసం ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలను ఆరోగ్యవంతంగా చేయడమే ముఖ్య ఉద్దేశంతో ప్రతి సచివాలయ పరిధిలోని ఆరోగ్య సురక్ష పథకం ద్వారా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఆ శిబిరంలో వివిధ రకాల వ్యాధులకు సంబంధించిన వైద్య నిపుణులను నియ మించి వారి ద్వారా నాణ్యమైన వైద్యం అందించి వారికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రాంత రోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ నాగభూషణం, ఎంపీడీవో రామారావు, మండల ఈఓఆర్డి నాగరాజు నాయక్, వైస్ ఎంపీపీ రవికుమార్, వైకాపా మండల అధ్యక్షుడు డి.ఎల్.యంజరే గౌడ్, సింగల్ విండో అధ్యక్షుడు చంద్రశేఖర్, సర్పంచులు కవితఓబన్న, జగదాంబ క్రిష్టప్ప, ఎంపీటీసీలు, రాజన్న,సురేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రమేష్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్యను పరిష్కరించండి..

విశాలాంధ్ర-ముదిగుబ్బ: ముదిగుబ్బ పట్టణంలో, నెలకొన్న ట్రాఫిక్ సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ బుధవారం మండల సిపిఐ నాయకులు ముది గుబ్బ ఎస్సై వంశీకృష్ణకు వినతిపత్రం అందించారు. మండల సిపిఐ కార్యదర్శి చల్లా శ్రీనివాసులు ఎస్సై వంశీకృష్ణతో మాట్లాడుతూ అనంతపురం చెన్నై హైవేలో ఉన్న, ముదిగుబ్బ ప్రధాన రహదారిలో, ముఖ్యంగా బస్సు షెల్టర్ సమీపంలో నాలుగు రోడ్ల కూడలిలో రోజురోజుకు ట్రాఫిక్ సమస్య అధిక మౌతోందన్నారు. వాహన చోదకులు, ఇష్టానుసారంగా ఎక్కడపడితే అక్కడ తమ వాహనాలను నిలుపుతుండటంతో ప్రయా ణికులు, పాదచారుల రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతుందని, ప్రమాదాలు జరుగుతున్నాయని, చోరీలు కూడా జరుగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి తిప్పయ్య, రైతు సంఘం నాయకులు గంగిరెడ్డి పల్లి నాయుడు, లింగప్ప ,జయకృష్ణ శెట్టి, రామకృష్ణ పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

సీఐ సుబ్బారెడ్డి ..

విశాలాంధ్ర-పెనుకొండ: స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంట్ బ్యూరో (సెబ్) పెనుకొండ స్టేషన్ పరిధిలోగల పెనుకొండలోని శ్రీ సత్యసాయి జూనియర్ డిగ్రీ కళాశాలలో డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై బుధవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. సీఐ సుబ్బారెడ్డి మాట్లాడుతూ మత్తు (డ్రగ్స్) పదార్థాలు వాడటం వలన విద్యార్థులు వారి జీవితాలను నాశనం చేసుకోవడం జరుగుతుందని, మాదకద్రవ్యాలు (డ్రగ్స్) గురించి మీకు తెలిసిన సమాచారాన్ని సెబ్ టోల్ ఫ్రీ నెంబర్ 14500కి తెలియ జేయాలని, మహి ళలు, బాలల మీద జరుగుతున్న అత్యాచారాలు, లైంగిక వేధింపులు, వరకట్నం వేధింపులు, బాల్య వివాహం, గృహహింస తదితరాల నివారణకు ఉన్న పోక్సో దిశా చట్టాల గురించి వివరించారు. సమావేశంలో సత్యసాయి కాలేజీ ప్రిన్సిపాల్ ఆదిశేష రెడ్డి, సెబ్ సీఐ సుబ్బారెడ్డి, ఎస్ఐలు, రెహనాబేగం, జబీఉల్ల పాల్గొన్నారు.

ధర్మవరం సీనియర్ సివిల్ జడ్జీగారి కోర్టులో ధర్మవరం

I.A. 79/2022 IN.O.S. No.27/2022

Between:

ఎస్.శివమ్మ మరియు ఇతరులు ... పిటిషనర్స్/వాదులు

V/s

శ్రీమతి జి. ఆదెమ్మ మరియు ఇతరులు .... రెస్పాండెంట్స్/ప్రతివాదులు

To,

ప్రతివాది నెం.07
దాసరి హరిప్రసాద్, తండ్రి దాసరి టి.నరసింహులు
డోర్ నెంబర్ 11-931, మెయిన్‌రోడ్,
ధర్మవరం టౌన్ మరియు మండలం,
శ్రీ సత్యసాయి జిల్లా.

పై దావాలో ప్రతివాది నెం.07కు సమను/నోటీసు పై నెంబరు గల కేసులో ప్రతివాది నెం.07కు నోటీసు/సమను ఉత్తర్వు అయినది. పై తెలిపిన ప్రతివాది నెం.07 పై కోర్టులో 06-12-2023వ తేదిన ఉదయం 10గంటలకు స్వయంగా కానీ లేదా వకీలు ద్వారా కాని హాజరై యేమైన ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేనియెడల కోర్టువారు మీ పరోక్షమున పై దావాను తీర్మానిచెందరని తెలుపడమైనది.

(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

వాయిదాతేది : 06-12-2023 ఉదయం 10గంటలకు

కె.సి.క్రిష్ణారెడ్డి, వాదిపరం వకీలు - హిందూపురం.
టి.వెంకటరామిరెడ్డి వాదిపరం వకీలు - ధర్మవరం.
ఫోన్ నెం. 9989407573

ఆర్థిక అక్షరాస్యతతో అభివృద్ధి : బ్రాంచి మేనేజర్

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు: ఆర్థిక అక్షరాస్యత.. క్రమ శిక్షణ పాటిస్తే రైతులు, చిరు వ్యాపారులు సంపూర్ణ అభివృద్ధిని సాధిస్తారని కేడిసిసి బ్యాంక్ నోడల్ ఆఫీసర్ శ్రీనివాసులు, బ్రాంచి మేనేజర్ అర్చన పేర్కొన్నారు. మండల కేంద్రంలోని కేడిసిసి బ్యాంక్ కార్యాలయంలో బుధవారం ఆర్థిక అక్షరాస్యత పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. బ్యాంక్ మేనేజర్ అర్చన మాట్లాడుతూ... తమ బ్యాంకు నుంచి తక్కువ వడ్డీకే ఎస్‌హెచ్‌జి మహిళా సంఘాలకు బ్యాంకు రుణాలు, రైతులకు వ్యవసాయ పంట రుణాలు అందజేస్తున్నట్లు చెప్పారు. ఘర్ ఘర్ కెసిసి అభియాన్‌పై వివరించారు. ఇటీవల ఆకస్మికంగా మృతి చెందిన ఓడిసి బ్రాంచి మేనేజర్ కుసుమ కుమారి మృతికి సంతపం వ్యక్తం చేస్తూ మౌనం పాటించారు. సమావేశంలో ఓడిసి, అల్లాపల్లి సహకార సంఘం సీఈఓలు రామ్మోహన్, వై.రామాంజనేయులు, పద్మనాభరావు, సిబ్బంది యర్ర దొడ్డెప్ప పాల్గొన్నారు.

వైభవంగా దసరా శరన్నవ రాత్రి మహెూత్సవ వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని పలు దేవాలయాలలో దసరా శరన్నవరాత్రుల మహెూత్సవ వేడుకలు ఘనంగా అర్చకులు, ఆలయ కమిటీ, దాతలు, భక్తాదులు నడుమ జరుపు కున్నారు. పట్టణంలోని దుర్గమ్మ తల్లి ఆలయంలో దసరా శరన్నవ రాత్రుల మహెూత్సవ వేడుకలు ఆలయ ఈవో వెంకటే శులు, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పర్వతయ్య, డైరెక్టర్లు, దాతలు, భక్తాదులు నడుమ అత్యంత వైభవంగా నిర్వహించు కున్నారు. తొలుత అమ్మవారికి ప్రత్యేక పూజలు పంచామృతా భిషేకం కుంకుమార్చన నిర్వహించారు. తదుపరి సాయంత్రం దుర్గమ్మ తల్లి అమ్మవారు మహాలక్ష్మి దేవి అలంకరణలో దర్శనం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీతోపాటు అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మివెంకటేశ్వర స్వామి ఆలయంలో.. పట్టణంలోని శ్రీనివాస నగర్ (గుడ్డిబావి) వీధిలో వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నాలుగవ రోజు బుధవారం శరన్నవ రాత్రుల మహెూత్సవ వేడుకల్లో భాగంగా ఉదయం అర్చకులు రాజేష్ ఆచార్యులు, మోహన్ స్వామి వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు నడుమ పూజలు నిర్వహించి, పంచామృతా భిషేకం, పుష్ప అలంకరణ, అష్టోత్తర నామావళి పూజ, సామూహిక హెూమాలు, సహస్ర నామార్చన నిర్వహించారు. తదుపరి సాయంత్రం స్వామివారు గజేంద్ర మోక్ష అలంకారంలో భక్తాదులకు దర్శనమిచ్చారు. అలంకార దాతలుగా కీర్తిశేషులు అంబారపు వెంకటేశులు భార్య అం బారపు రామలక్ష్మమ్మ, వెంకటప్రసాద్, అంబారావు, శ్రీని వాసులు వ్యవహరించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చెన్నంశెట్టి జగదీశ్వర ప్రసాద్, రమేష్ కుమార్, జింకా రాజేంద్రప్రసాద్, శ్రీనివాసులు, అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో... పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో 4వ రోజు బుధవారం భక్తాదులకు అమ్మవారు రాజా రాజేశ్వరి దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. తొలుత అర్చకులు కోనేరా చార్యులు, మకరంద బాబు, భాను ప్రకాసులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఉభయ దాతలుగా జగ్గా అరుణ, జగ్గా నిరంజన్ కుమార్, జగ్గా సురేష్ కుమార్-బెంగళూరు వారు వ్యవహరించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ దాశెట్టి సుబ్రమణ్యం, వైస్ చైర్మన్ కుండ చౌదయ్య, ఆలయ ఈవో వెంకటేశులు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద రైతులకు తక్షణం న్యాయం చేయాలి..

జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి



విశాలాంధ్ర-ధర్మవరం: మండల పరిధిలోని చిన్నూరు గ్రామంలో మంగళ వారం రాత్రి రామాం జనేయులు అనే రైతు పంట ప్రమాదవశాత్తు అగ్ని ప్రమా దానికి గురైందని, దాదాపు ఆ రైతు 20 లక్షల వరకు నష్టపోయారని, ప్రభుత్వం వెంటనే రామాంజనేయులు రైతును ప్రభుత్వం ఆదుకొని, నష్టపరిహారం చెల్లించాలని, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు బుధవారం రైతు పొలంలో వారు పర్యటించారు. అనంతరం నాలుగు ఎకరాలలో దానిమ్మ తోట చేనిచెట్టు ద్రాక్షతో పూర్తిగా కాలిపోయిన దృశ్యాన్ని వారు చూచి చల్లించిపోయారు. తోట యజమానులు తమకు వాటిలిన నష్టంతో కన్నీటి పర్యంతమయ్యారు. అనంతరం చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ హార్టికల్చర్ అధికారులతో మాట్లాడి, తప్పకుండా జరిగిన నష్టాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం వచ్చే విధంగా జనసేన పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. అదేవిధంగా నష్టపోయిన రైతుకు 20 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు అద్దగిరి శ్యాంకుమార్, దుర్గమ్మ,ప్యాదింటి వెంకటేష్, కోటికి రామాంజనే యులు, బండ్ల చంద్రశేఖర్ పాల్గొన్నారు.